## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# అన్నీ యాదున్నయ్..

## అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగిన రోజులు కండ్ల ముందు కదలాడుతున్నయ్

- భూ కష్టాలు.., సమస్యలు.., తప్పడు చేతిరాతలు గుర్తున్నయ్....
- కాంగ్రెస్‌కు ఓటేసేదే లేదు..
- స్పష్టం చేస్తున్న అన్నదాతలు

**ధరణిని రద్దు చేస్తామని, మూడు గంటల కరెంటుతో సరిపెడతామని చెబుతూ ఇప్పటి నుంచే కాంగ్రెస్ నాయకులు రైతులను భయపెడుతున్నరు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు ఇంకా కండ్ల ముందు కదలాడుతుండడంతో సమయం కోసం ఎదురుచూస్తున్నారు. వారి పాలనలో తాము అనుభవించిన బాధలు, కష్టాలు, తిప్పలు గుర్తున్నాయంటున్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగిన రోజులు ఇంకా యాదున్నయని, టైం చూసి దెబ్బ కొడతామంటున్నారు. తమను గోసపుచ్చుకున్న హస్తం పార్టీని ఎన్నికల్లో ఓడించి, తరిమికొడతామని శపథం చేస్తున్నారు. ధరణిని కాంగ్రెస్ రద్దు చేయడం కాదు.. తామే వారిని రద్దు చేస్తామని బాజాప్తా చెబుతున్నారు.**

### భూమాతతో ఆందోళనగా ఉంది..



సారంగాపూర్, నవంబర్ 24 : ధరణి స్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమాత పోర్టల్ తీసుకువస్తామని ప్రకటన చేయడం ఆందోళనగా ఉంది. వాళ్లకు ఓటేత్తే మళ్లా పాత రోజులే వస్తయ్. ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందేమోనని రైతులు ఆలోచనలో పడ్డరు. ధరణి విధానం వల్ల మా భూముల రికార్డులు భద్రంగా ఉన్నాయి. భూమాత పోర్టల్ పేరుతో కౌలు, అనుభవదారుల కాలమ్స్ ఏర్పాటు చేసి, రికార్డులు తారుమారు చేస్తారేమోనని భయంగా ఉంది. అదే జరిగితే బతుకులు ఆగమైతయ్. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల మా భూములకు రక్షణ ఉంది.

**- చవాన్ పరశురాం, రైతు, మహావీర్‌తండా**

### కౌల్దారు చట్టానికే పన్నాగం



సారంగాపూర్, నవంబర్ 24 : పాత విధానానికి సంబంధించిన కౌలుదారు చట్టం తీసుకువచ్చేందుకే కాంగ్రెస్ నాయకులు పన్నాగం పనునతున్నరు. అనేక సమస్యలకు ధరణీ పరిష్కారం చూపింది. ఇప్పుడు గ్రామాల్లోని సన్నా, చిన్నాకారు రైతులందరూ ఏ ఇబ్బందుల్లేకుండా ఉన్నారు. అందరి భూములకు ధరణీ రక్షణ కవచంగా ఉంది. ఇట్లాంటి పరిస్థితిలో మళ్లీ పాత పద్ధతి తీసుకురావడమంటే గొడవలు సృష్టించేందుకు అర్థమవుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతుల ఆలోచనలు పరిగణంలోకి తీసుకోవాలి. లేకపోతే ఈ ఎన్నికల్లో సరైన రీతిలో బుద్ధిచెబుతారు. మా ఓటు మాత్రం కారుగుర్తుకు వేస్తాం.

**- రాథోడ్ బావురావ్, రైతు, మహావీర్‌తండా**

### అప్పటి రోజులు యాదికస్తే కండ్లకు నీళ్లత్తున్నయ్..



సోన్, నవంబర్ 24 : ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములు భద్రంగా ఉన్నయ్. రిజిస్ట్రేషన్ కోసం తహసీల్ కార్యాలయానికి అట్లా పోయి ఇట్లా వస్తున్నం. ఇంతకుముందు వీఆర్వో నుంచి తహసీల్దార్ దాకా పోతే పని కూడా కాకపోవు. అప్పటి రోజులు యాదికస్తే కండ్లకు నీళ్లస్తున్నయ్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ధరణిని వెబ్‌సైట్‌ను తీసుకొచ్చి రైతులకు మంచి పనిచేసిన్రు. పేపర్లో రాసిచ్చే రోజులు పోయి, కంప్యూటర్ ద్వారా తీసుకునే రోజులు వచ్చినయ్. మంచి పని చేయంగా ధరణి వద్దనడం ఇది సరైంది కాదు. **- ప్రసాద్, వెంకటాపూర్**

### రైతు వ్యతిరేకి కాంగ్రెస్..



లక్ష్మణచాంద, నవంబర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల బాగోగుల గురించి ఆలోచించి, ధరణిని తీసుకవచ్చిండు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలకు వస్తేనట ధరణిని తీసివేస్తానంటుంది. రైతులు సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉండుడు కాంగ్రెస్ లీడర్లకు ఇష్టంలేనట్లుంది. రైతులు కాంగ్రెస్ లీడర్ల వెంబడి తిరుగాలనుకుంటున్నారేమో. ముఖ్యమంత్రి కేసీఆర్ సారు వచ్చినంక రైతులెవరూ తహసీల్ కార్యాలయాల చుట్టూ తిరగడం లేదు. ధరణితో రైతు భీమా, రైతు బంధు వస్తున్నయ్. ధరణిని తీసేస్తే మా పరిస్థితి ఏంకావాలి. రైతువ్యతిరేకి కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతాం.

**- సాతం గంగన్న, నర్సాపూర్(డబ్ల్యూ), లక్ష్మణచాంద**

### ధరణికాదు కాంగ్రెస్‌నే బంగాళాఖాతంలో వేయాలి..



లక్ష్మణచాంద, నవంబర్ 24 : కాంగ్రెస్ లీడర్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరమైన ధరణిని బంగాళకాతంలో వేయడం కాదు, రైతులకు ఎలాంటి ఉపయోగం లేని కాంగ్రెస్‌నే బంగాళాఖాతంలో వేయాలి. ధరణిని రద్దుచేసి, దళారీ వ్యవస్థను తెస్తారా..? పనికిమాలిన పట్వారీ వ్యవస్థను తీసుకవస్తారా..? ధరణిని రద్దుచేసి లంచగొండి తనాన్ని తీసుకవస్తారా..? ధరణిని రద్దుచేసి ప్రశాంతంగా ఉన్న రైతులను ఆఫీస్‌ల చుట్టూ తిప్పుతరా..? ఎందుకోసం ధరణిని రద్దుచేస్తరు..? రైతులు అడిగే ప్రశ్నలకు కాంగ్రెస్‌వారి దగ్గర కనీసం సమాధానాలు లేవు. అటువంటి కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో పడేద్దాం. తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దాం.

**- బూసి రాకేశ్, రాచాపూర్, లక్ష్మణచాంద మండలం**

### కాంగ్రెస్ ఖతమైతది



లక్ష్మణచాంద, నవంబర్ 24 : ప్రశాంతంగా ఉన్న రైతులను కాంగ్రెస్ పార్టీ ఆగం చేయాలని చూస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి ద్వారా రైతు బంధు, రైతు బీమా ఇస్తున్నారు. పంట పైసలు బ్యాంక్ ఖాతాలో పడుతున్నయ్. ధరణిలో పంట వివరాలు లేకుంటే, అసలు ధరణి లేకుంటే పైసలు బ్యాంక్ ఖాతాలోల ఎట్ల పడుతయ్. రైతులు ఎందుకు ప్రశాంతంగా ఉన్నారని, రైతులందరినీ ఆగం జెయ్యాలనే కాంగ్రెసోళ్లు చూస్తున్ను. వాళ్లు అట్ల జెత్తే రైతులంతా చూస్తున్రు కాంగ్రెస్‌ను ఖతం జేద్దామని. రైతుల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లా మఖ్యమంత్రిని చేస్తాం. **- భోజ్జ చిన్న ముత్తన్న, లక్ష్మణచాంద గ్రామం**

### కాంగ్రెస్‌ను నమ్మేదిలేదు



లక్ష్మణచాంద, నవంబర్ 24 : 24 గంటల కరెంటు ఇచ్చి సీఎం కేసీఆర్ రైతుల బాధలు తీర్చిండు. అవసరమైనప్పుడు మోటరు ఆన్‌చేసి, పొలం పారిన తర్వాత ఆఫ్ చేస్తున్నాం. అలాంటి పరిస్థితి నుంచి మూడు గంటల కరెంటు ఇస్తామంటే రైతులు ఒప్పుకుంటరా. మూడు గంటలు కాదు, మీరు పది గంటల కరెంటు ఇస్తామన్నా ఒప్పుకోం. మాకు 24 గంటల కరెంటు అందించే సీఎం కేసీఆర్ సారు కావాలే. రైతులెవరూ కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాలమీద ఆదారపడరు. కరెంటు కోసం ధర్నాలు చేసిన రోజులు మర్చిపోలే.

**- మహిపాల్, నర్సాపూర్(డబ్ల్యూ)**

### కాంగ్రెస్‌తోటి తిప్పలే..



లక్ష్మణచాంద, నవంబర్ 24 : ధరణి ద్వారా రైతుల భూముల సమస్యలు పూర్తిగా తీరినయ్. కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తామంటున్నరు. ధరణి తీసేసి పట్వారులను తెస్తామంటున్నారు. ధరణిని తీసేయడం ద్వారా భూముల సమస్యలు మళ్లా మొదటికస్తయ్. వీఆర్వోలను తిరిగి తీసుకోవడం ద్వారా రైతులు లంచాలు ఇవ్వలేక అవస్థలు పడుతరు. ధరణితో సమస్యలు తీరిన రైతులకు, కాంగ్రెస్ పార్టీ తిరిగి సమస్యలు సృష్టించాలని చూస్తున్నది. కాంగ్రెస్ పార్టీని ఓడించి ధరణిని కాపాడుకుంటాం. **- పోతుగంటి సాయేంధర్, పొట్టపెల్లి(కే), లక్ష్మణచాంద**

### భూమాతతో మళ్లా కష్టాలే..



నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 24 : ధరణి పోర్టల్‌తో దళారీ వ్యవస్థ పూర్తిగా కనుమరుగైంది. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు భూమాత వస్తే రైతులకు మళ్లా కష్టాలే. ధరణి పోర్టల్‌తో భూమికి భద్రత ఉంది. భూ రికార్డులు భద్రంగా ఉన్నయ్. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు, భూ సమస్యలు, వ్యవసాయం, సాగు అన్నీ ఇబ్బందులే. తెలంగాణ వచ్చినంకనే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నరు. వారి భూములకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉన్నయ్. కాంగ్రెస్‌ను రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. మళ్లా బీఆర్‌ఎస్సే రావాలి. రైతులకు అండగా ఉండేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే.

**- కందుల రాజేందర్, రైతు, సిద్ధాపూర్**

### ఆ కష్టాలు మాకొద్దు..



నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 24 : ధరణి తీసేస్తే భూ రికార్డులు ఆగమైతయ్. భూముల రికార్డుల క్రమబద్ధీకరణలో భాగంగా సీఎం కేసీఆర్ రైతుల మేలు కోసం ధరణి ఏర్పాటు చేసి, భూ రికార్డులను భద్రంగా ఉంచారు. ధరణి తీసేతే మళ్లా దళారులు వస్తరు. రైతులకు ఇబ్బందులు మొదలైతయ్. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌తో దళారి వ్యవస్థ పూర్తిగా కనుమరుగైంది. గతంల రైతుల వారసత్వ పట్టాలు మార్చాలంటే దళారులను ఆశ్రయించి, ముడుపులు ముట్టజెప్పాల్సి వచ్చేది. ఆ తర్వాత అధికారుల వద్దకు పోయి, వారికి కూడా ఎంతోకొంత అందిస్తేనే సమస్య పరిష్కారమయ్యేది. అసొంటి కష్టాలు మళ్లా రావద్దు. **- సోయిని నర్సింలు, రైతు, ఈద్‌గాం**

### ధరణి ఉండాల్సింది..



లక్ష్మణచాంద, నవంబర్ : రైతులను బితికిస్తున్న కేసీఆర్ సారు రైతుల కోసం ధరణి తెచ్చిండు. ధరణితో మా భూముల సమస్యలన్నీ తిరినయ్. ఇప్పుడు భూమి అమ్మినా, కొన్నా క్షణాల్లో పని అయిపోతున్నది. కాంగ్రెస్ గవర్నమెంటు కాలంల భూముల సమస్యలకు తీరక, తిరిగీ తిరిగి కాళ్లు అరిగినయ్. వీఆర్వోలు వారికి ఇష్టమచ్చినట్లు రికార్డులు రాసిన్రు. పట్టాలేదని పోతే పైసలు గుంజుతుండ్రి. ఇప్పుడు భూముల సమస్యల్లేవు. పట్టాలకోసం పైసలు ఇచ్చుడు లేదు. చేతివేలు పెట్టగానే పట్టాలు వస్తున్నయ్. రైతుల సమస్యలు తీర్చిన ధరణి ఉండాల్సిందే. రైతుల గురించి ఆలోచించే కేసీఆర్ ఉండాల్సిందే.

**- గర్రం నడిపెన్న, నర్సాపూర్(డబ్ల్యూ)**